


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 12 మే 2025

పేజీలు 12





| S No | NAME | PERIOD FROM | PERIOD TO |
|---|---|---|---|
| 1. | SRI.N.VENKATESWARA RAO, M.Sc. | 18-9-06 | 15-12-06 |
| 2. | SRI.R.SURAM NAIDU(FAC), M.Com. | 17-12-06 | 28-01-07 |
| 3. | SRI. ABDUL BASITH, M.Sc. | 29-01-07 | 4-10-07 |
| 4. | SRI.G.KRISTAPPA, M.Sc. | 5-10-07 | 31-01-12 |
| 5. | SRI.K.C.VANNAPPA, (FAC) M.A.,M.Phil. | 1-2-12 | 2-4-12 |
| 6. | SMT.DR.J.SUJANA MALLIKA | 3-4-12 | 13-6-12 |
| 7. | SRI.K.C.VANNAPPA, (FAC) MA.,M.Phil. | 14-6-12 | 30-6-12 |
| 8. | SRI.M.VEERA BHADRAIAH(FAC) | 1-7-12 | 27-6-13 |
| 9. | SRI.U.VENKATESULU,(FAC) M.A., | 28-6-13 | 13-6-17 |
| 10. | SRI.B.SURESH BABU, M.A.,(FAC) | 14-6-17 | 31-5-19 |
| 11 | SRI.M.VENKATARAMANA NAIK M.Sc.,(FAC) | 01-06-19 | 14-12-21 |
| 12. | Dr.C.SURESH BABU, M.Sc.,Phd.,(FAC) | 15-12-21 | 25-04-24 |
| 13. | SRI.M.VENKATARAMANA NAIK M.Sc.,(FAC) | 26-04-24 | |

# ఏంటీ దౌర్భాగ్యం..!


- 13 ఏళ్లుగా రెగ్యులర్ ఆర్ఐఓ ని నియమించని దైన్యం...
- పుష్కరకాలం దాటినా ఎఫ్ఎసి పాలనలోనే రీజనల్ ఇంటర్మీడియట్ బోర్డ్
- రెగ్యులర్ అధికారి లేకపోవడంతో జూనియర్ కళాశాలలో పెట్రేగుతున్న అవినీతి..
- బలవన్మరణాలు చోటుచేసుకున్నా చర్యలు తీసుకోలేని దుస్థితి...
- విద్యార్థులు.. తల్లిదండ్రులకు ప్రతిబంధకంగా మారుతున్నా.. చోద్యం చూస్తున్న ఉన్నత అధికార యంత్రాంగం...
- విద్యార్థి సంఘాలూ.. ఏమి చేస్తున్నట్టు..?

**కరవు కాటకాలకు కాణాచి అయిన అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య చాలా ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రెగ్యులర్ ఇంటర్ సిలబస్ తో పాటు జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు ఇంటర్ మొదటి సంవత్సరం నుంచే తర్ఫీదు ఇస్తుండడంతో ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో చేరేందుకే అత్యధికమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. దీన్నే అదునుగా చేసుకున్న కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల రూపంలో విద్యార్థులు తల్లిదండ్రులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఒక ఫీజుల విషయం మాత్రమే కాదు. ఇంటర్ కళాశాలల యాజమాన్యాల అకృత్యాలు అన్ని ఇన్ని కావు.**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :

ఆయా విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టం అమలైన దాఖలాలు ఇసుమంతైన కనిపించవు. ప్రతి అంశమూ లోపబుయిష్టమే. కనీసం భద్రమైన భవనాలు కూడా ఉండవు. అయినా.. లక్షలకు లక్షలు ఫీజులు తీసుకొని యదేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో ఫీజుల వేధింపులను తాళలేక భవనాల మీద నుంచి దూకి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా లేకపోలేదు. విద్యార్థుల బలవన్మరణాలు జరుగుతున్న చర్యలు తీసుకోలేని దయనీయ పరిస్థితి నెలకొంది. **మరిందుకు కారణం ఎవరు..?** అన్న ప్రశ్నకు సమాధానం మృగ్యమే అవుతోంది. మరి ఇంటర్ విద్యాసంస్థలను పర్యవేక్షించాల్సిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఏమి చేస్తున్నారన్న ప్రశ్న తలెత్తక మానదు. ముమ్మాటికీ అనంతపురం జిల్లాకు రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్ఐఓ) ఉండనే ఉన్నారు. **అయితే ఏముంది గర్వకారణం.** సమస్తం నిర్లక్ష్య.. అసమర్థ.. అవినీతి పీడనంగా మారింది వ్యవహారం. ఔను.. ఇది ముమ్మాటికీ నిజమే. ఏ ఒక్క విద్యా సంస్థ కూడా విద్యా హక్కు చట్టాన్ని ఇసుమంతైనా పాటించకున్నా.. చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. విద్యార్థులు బలవన్మరణాలకు

మిగతా 3లో



## వీర జవాన్‌కు నివాళులర్పించిన జెసి

**తన వంతు సహాయంగా లక్ష రూపాయలు అందజేత**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరుడైన తెలుగుబిడ్డ వీరజవాన్ మురళీ నాయక్ భౌతికాయానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌తో పాటుగా మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నివాళులు అర్పించారు. తదనంతరం కుటుంబానికి మెమెంటో మరియు తక్షణ సహాయార్థం లక్షరూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మతో, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో మురళీ నాయక్ కుటుంబం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# సెల్యూట్ సైనికా... వృథా కాదు నీ మరణం

## అశ్రు నివాళులతో సాగిన అంత్యక్రియలు

- **వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి లోకేష్**
- **పార్థీవదేహం వద్ద అంజలి ఘటించి సెల్యూట్ చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, అనిత, సవితమ్మ, సత్య కుమార్, అనగాన సత్య ప్రకాష్, ఎంపీ పార్థసారథి**
- **తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన పవన్ కళ్యాణ్ లోకేష్**
- **అధికార లాంఛనాల మధ్య మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి**
- **పార్థీవదేహాన్ని స్వయంగా మోసిన మంత్రి లోకేష్,**
- **కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఇండియా పాకిస్తాన్ మధ్య సాగుతున్న యుద్ధం దేశం కోసం వీరాజవాన్ మురళీనాయక్ అమరుడు ఐనాడు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు అశ్రునివాళితో ఆయన స్వగ్రామం ముగిసింది. ఈ అంతిమ యాత్ర సైనిక సెల్యూట్ వృధా కాదు నీ మరణం ఇక అటు వందేమాతరం జైయహో భారత మాత మురళి నాయక్ అమరహే అన్న నీనాదాలతో ఉద్వేగా భారీతంగా సాగింది. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హెూమ్ శాఖ మంత్రి అనిత జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగానా

02

# రియల్ దందా..!

**పంట పొలాల్లో వెలుస్తున్న అక్రమ వెంచర్లు**
**రూ. కోట్లల్లో ప్రభుత్వానికి ఆదాయం గండి**
**మోసపోతున్న ప్లాట్లు ంకొనుగోలుదారులు నేతల ప్రమేయంతో కన్నెత్తి చూడని అధికారులు**

**పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రియల్ దందా జోరుగా సాగుతోంది. అక్రమ వెంచర్లు రియల్టర్లకు కాసులు కురిపిస్తున్నాయి. వెంచర్ల వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వెరాజిల్లుతోంది. నిబంధనలకు నీళ్లు వదిలి విరుద్ధంగా అక్రమ లే అవుట్లు వెలుస్తున్నాయి. రాజకీయ నేతల ప్రమేయంతో అధికారులు కన్నెత్తి చూడని దుస్థితి దాపురించింది. రోజు రోజుకూ అక్రమ లే అవుట్లలో వ్యాపారం జోరందుకుంది. దీంతో ఆవెంచర్లలో ప్లాట్ల కొనుగోలుదారులకు మాత్రం శాపంగా మారింది. అలాగే ప్రభుత్వానికి రూ. కోట్లలో ఆదాయానికి భారీగా గండికొడుతూ రియల్టర్లు రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు.**

పామిడి, మేజర్ న్యూస్



4లో



## ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గేమింగ్ రైడ్ నిర్వహణలో భాగంగా పట్టణంలోని పార్వతినగర్ లో పేకాట అడుతున్న ఆరుమందిని ఆదివారం పట్టుకుని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. పేకాట రాయుళ్ల నుండి రూ.5,400 నగదు, 5 సెల్ఫోన్లు, నాలుగు ద్విచక్రవాహనాలు, పేకముక్కలను స్వాధీనం చేసుకు న్నట్లు ఆయన తెలిపారు. మీ పరిసరాల్లో గాని లేదా మరేప్రాంతమైనా గాని ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే , పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## సైనికుడు మురళి నాయక్ త్యాగం మరువలేనిది - కన్వీనర్ లాలెప్ప



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భారతదేశ కోసం ప్రాణాలు అర్పించిన గోరంట్ల మండలం తల్లి తాండకు చెందిన మురళి నాయక్ త్యాగం ను మనమందరం మరువలేమని తెలుగుదేశం పార్టీ కనేకల్ మండల్ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప అన్నారు. మురళి నాయక్ మన భారతదేశం కోసం తను చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. బాధిత తల్లిదండ్రులకు మనం అందరం ధైర్యం చెప్పాలని పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలు ప్రతి భారతీయుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మన వీర జవాన్లకు ప్రతి ఒక్కరు మద్దతుగా అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. మనకోసం అక్కడ ఎందరో జవాన్లు దేశాన్ని రక్షిచేందుకు ప్రాణాలను పణంగా పెడుతున్నారు అలాంటి వారందరి కోసం మన భారతదేశం లో ఉన్న వారు అంతా వారికి రుణపడి ఉండాలని తెలిపారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఆపస్ నివాళి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో తన ప్రాణాలను అర్పించి అమరత్వాన్ని పొందిన సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం కాళ్ళీ తండాకు చెందిన గిరిజన వీర బిడ్డ జవాన్ మురళి నాయక్ కి, దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సమస్త వీర జవాన్లకు, అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. చిన్నతనం నుండే దేశభక్తిని హృదయంలో నింపుకొని, భారత సైన్యంలో చేరి దేశ రక్షణ కోసం పోరాడుతూ, సుమారు 14 మంది ఉగ్రవాదులను హతమార్చి వీర మరణం పొందిన మురళి నాయక్ భారతమాతకు గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఆపస్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శులు రమేష్, వరదరాజులు, వెంకటేష్, చిక్కిరప్ప, కార్యవర్గ సభ్యులు పోతులయ్య, ముకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న కాలవ భరత్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు శరభన గౌడ కూతురు వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు కుమారుడు కాలవ భరత్ పాల్గొని నూతన మాధవలను ఆశీర్వదించారు. మూడుముళ్లతో ఏకమైన ఈ బంధం కలకాలం అన్యోన్యంగా వర్ధిల్లాలని ఒకరికొకరు ఆదర్శంగా ఉంటూ జీవనం ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శరబన్న గౌడ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు, కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, మాజీ అధ్యక్షులు మిల్లు చంద్రశేఖర్ గుప్తా, కవిట్టు మాబు, చాంద్ భాష, విజయ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్యూట్ సైనిక... వృథా కాదు నీ మరణం ఇక

▸▸ మొదటి పేజీ తరువాయి

సతీష్ ప్రకాష్ వైద్యం ఆరోగ్యం శాఖ మంత్రి సత్య కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కళ్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి అశ్రు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. అనంతరం ఉపాముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏ దేశము యుద్ధం కోరుకొదని దేశ రక్షణ ముప్పు ఏర్పడినపుడు మాత్రమే యుద్ధానికి వెళుతుందని దేశ రక్షణ లో మురళీ నాయక్ అమరుడు అయినడని చిరస్థాయిగా ప్రజల హృదయ లలో నిలిచాడని అన్నాడు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబనికి అండగా నిలిచి ఆడుకుంటామని అయన అన్నారు. తాను సొంతగా 25 లక్షలు రూపాయలు ఇస్తానని అయన తెలిపారు. చిన్న వయసు మిలిటరీలో చేరి దేశా రక్షణ లో వీరమరణం పొందడం భాద కరమని ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆడుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. 50లక్షల రూపాయల 5ఎకరాలు పొలం 300 గజాల ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం జిల్లా కేంద్రంలో కాశ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని అయన పేర్కొన్నారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీ నాయక్ జ్ఞాపకాలను ఈ సందర్భంగా బంధువులు పంచుకున్నారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ ప్రజలు, స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి గౌర వార్తం రక్షణ పోలీస్ శాఖలు గాలిలోనికి మూడు రౌండ్లు కాల్పులు చేశారు ప్రభుత్వ లాంచనలతో అంత్యక్రియల్లో పూర్తిచేయడం జరిగింది. భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.



### వీరజవాన్ మురళీ నాయక్ పార్థీవదేహాన్ని మోసిన మంత్రి లోకేష్

వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మురళీ నాయక్ పార్థీవదేహాన్ని స్వయంగా మోషారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తిచేశారు. అంతకు ముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రులు నిమ్మల క్రిష్టప్ప పల్లె రఘునాథరెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.






### వీర జవాన్ మురళీ నాయక్‌ను
# యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**25 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు మురళీ నాయక్**

**శాంతి ర్యాలీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**మురళీ నాయక్ ఆత్మ శాంతి కోసం దగ్గుపాటి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన**

**పెద్ద ఎత్తున పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ప్రజలు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** 25 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలర్పించిన అగ్ని వీర్ జవాన్ మురళీ నాయక్ ని నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని ఆదివారం సాయంత్రం అనంతపురం నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు, లలిత్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ అనంతపురం నియోజకవర్గ ఇంచార్జ్ దాదా గాంధీ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు, కూటమి పార్టీల నాయకులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, అనంతపురం నగర వాసులు కులాలకు మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు ఈ ప్రదర్శన సాగింది. జోహార్ మురళీ నాయక్ అంటూ ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున నినదించారు. అమరవీరుల స్తూపం వద్ద మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు మురళీ నాయక్ అని దగ్గుపాటి కొనియాడారు. ఈరోజు దేశం మొత్తం ఆ గ్రామం వైపు చూసేలా చేశారన్నారు. మురళీ నాయక్ త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరువదన్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రుల ఆవేదన చూస్తుంటే ఎవరికి కన్నీళ్లు ఆగడం లేదన్నారు. దేశానికి ఒక వీరున్ని అందించిన ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 50 లక్షల పరిహారం, ఐదు ఎకరాల స్థలం, 380 గజాల ఇంటి స్థలం కేటాయించినట్లు తెలిపారు. కల్లి తండాకు మురళీ నాయక్ తాండగా పేరు మార్చడంతో పాటు నియోజకవర్గ కేంద్రంలోనూ, జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారన్నారు. మురళీ నాయక్ ప్రాణ త్యాగం నేటితరం యువతరానికి స్ఫూర్తి కావాలన్నారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ.. పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో మురళీ నాయక్ మరణించడం చాలా బాధాకరమన్నారు యావత్ దేశాన్ని ఈ సంఘటన కలచివేసిందన్నారు. ఇవాళ ఆయన అంత్యక్రియల్లో ప్రభుత్వంలో ముఖ్య నాయకులంతా హాజరై నివాళులర్పించామన్నారు. ఇప్పటికే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం కూడా ముందుకొచ్చిందన్నారు. ఆ వీరుడిని ఎప్పటికీ.. ఈ ప్రాంతం మరువదని పార్థసారథి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.

### ప్రారంభమైన
## శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**సింహవాహనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో ఎంతో ప్రాశస్తి కలిగిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ఆదివారం ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సాయంత్రం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సింహవాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేవాలయం నుండి వినాయకసర్కిల్ , బళ్లారి రోడ్డు, నేసేపేట మీదుగా మార్కండేయ స్వామి దేవాలయం వరకు చేరుకున్న ఈ సింహ వాహనోత్సవ ఊరేగింపులో యాదవ ,కురుబ, వెలమ, బుడుబుక్కల కులసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### త్యాగధనుడి సేవలతో
## భారతావని పునీతమైంది.

**వీరజవాన్ మురళీ నాయక్ కు జోహార్లు అర్పించిన ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** యుక్తవయసులోనే దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ సేవలతో భారతావని పునీతమైందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ప్రాణాలు వదిలిన సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కలితాండాకు చెందిన మురళీ నాయక్ స్వగ్రామానికి వెళ్లి ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. అలాగే తనవంతుగా మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్డీఏ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన వెల్లడించారు.

# ఏంటి దౌర్భాగ్యం..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

పాల్పడినా.. చర్యలు కాదు కదా కనీసం నోటీసులు ఇచ్చిన పాపాన కూడా పోలేదు. ఇంతటి దుర్భర స్థితి అనంతలో నెలకొన్నా.. ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

**13 ఏళ్లుగా రెగ్యులర్ ఆర్ఐఓ ని నియమించని దౌర్భాగ్యం..**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 13 సంవత్సరాలు గడిచిపోయాయి. డాక్టర్ సుజనా మల్లిక 3 ఏప్రిల్ 2012 నుండి 13 జూన్ 2012 వరకు మాత్రమే రెగ్యులర్ ఆర్ ఐ ఓ గా పదవి బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత కేసి. వన్నప్ప, ఎం. వీరభద్రయ్య, యు. వెంకటేశులు, బి సురేష్ బాబు, ఎం. వెంకటరమణ నాయక్, డాక్టర్ సి. సురేష్ బాబు, తిరిగి తాజాగా 2024 ఏప్రిల్ 26 నుండి ఎం. వెంకటరమణ నాయక్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫుల్ అడిషనల్ చార్జ్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఏసి – ఆర్ ఐ ఓ) గా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంటే రెగ్యులర్ ఆర్ ఐ ఓ లేక 13 సంవత్సరాలు పూర్తి కావస్తోంది. ఐనా..! స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డ్ రెగ్యులర్ ఆర్ ఐ ఓ ని నియమించలేదు. ఫలితంగా జూనియర్ కళాశాలలో అవినీతి పేట్రేగిపోతోంది. రెగ్యులర్ అధికారి లేని వ్యవస్థ ఎలా ఉంటుందో అనంత జిల్లాలో పరిస్థితిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఓవైపు అసమర్థత.. మరోవైపు అవినీతి. ఈ రెండు మాత్రమే రాజ్యమేలుతున్నాయా.. అన్న అనుమానం రాక మానదు.

**ప్రతిబంధకంగా మారుతున్నా.. చోద్యం చూస్తున్న ఉన్నత అధికార యంత్రాంగం.. విద్యార్థి సంఘాలూ ఏం చేస్తున్నట్టు..?**

రెగ్యులర్ ఆర్ఐఓ లేకపోవడంతో జూనియర్ ఇంటర్ కళాశాలల విచ్చలవిడితనానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా లక్షలకు లక్షలు ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్న అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు. రెగ్యులర్ ఆర్ఐఓ లేకపోవడం విద్యార్థులు, కరవు జిల్లాలోని తల్లిదండ్రులకు ప్రతిబంధకంగా మారుతున్న ఉన్నత అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ఉండడం సిగ్గుచేటు. అధికార యంత్రాంగం సరిగ్గా పనిచేయని పక్షంలో నిరసనలు.. ఆందోళనలు.. పోరాటాలు.. ఉద్యమ నిర్మాణాలతో బుద్ధి చెప్పాల్సిన **అనంత విద్యార్థి సంఘాలూ.. ఏమి చేస్తున్నట్టు..?** రాష్ట్రంలోనే అనంత విద్యార్థి ఉద్యమాలకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే ఇటీవల కాలంలో ఆయా విద్యార్థి సంఘాలు ఎందుకో తమ ఉద్యమ పంథా ను పక్కన పెట్టినట్టుగా కనిపిస్తున్నాయి. మరి ముఖ్యంగా లెఫ్ట్ విద్యార్థి సంఘాలు. ఇప్పటికైనా.. నిద్ర లేస్తారా.. రెగ్యులర్ ఆర్ఐఓ ని నియమించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారా.. అవినీతి ఆదాయానికి అలవాటు పడి రెగ్యులర్ ఆర్ఐఓ ని నియమించని కొందరు ఉన్నతాధికారుల మెడలు వంచుతారా.. వేచి చూద్దాం. అనంత విద్యార్థి సంఘాల నిబద్ధత, చిత్తశుద్ధి, పోరాట పటిమకు **రెగ్యులర్ ఆర్ఐఓ నియామకం ఓ సవాల్.**

## అమ్మకు గుర్తుగా... ఉచిత క్యాన్సర్ శిబిరం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తల్లుల దినోత్సవం నాడు, మా అమ్మకు గుర్తుగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం తనకు సంతోషాన్ని కలిగించిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ లో హైదరాబాదుకు చెందిన బసవతారకం స్మారక క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యం తో, ఆయన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన క్యాన్సర్ బారిన పడి ఏటా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ మహమ్మారితో తన తల్లిపడిన వేదన ఇప్పటికీ తన కళ్ల ముందు కనబడుతోందన్నారు. అలాంటి బాధ ఇతరులకు రాకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆవసరమైన పరీక్షలతో ప్రారంభ దశలోనే నిర్ధారణ చేసుకోవడం కోసం నిష్ణాతులైన వైద్యులతో నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్యుల సూచనల మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ లేదా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని ఆయన శిబిరానికి వచ్చిన పేదలకు భరోసా ఇచ్చారు. కేవలం పరీక్షలతో సరిపెట్టకుండా ఖరీదైన వైద్యం, ఆపరేషన్ల వరకు తాను బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 196 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నట్లు బసవతారకం ఆసుపత్రి వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

– సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎం నాగమణి స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిఐటియు సభ్యులకు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఏపీ భవనిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లోనూ అమలవుతున్నాయి. మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొత్తంగా ఆపేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోర్టులు అమలులోకి వస్తే దేశ వ్యాప్తంగా నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మొత్తంగా ఆగిపోతాయి. సంవత్సరాల తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డులు నిర్వీర్యం కాకూడదు అంటే కేంద్రం తెస్తున్న లేబర్ కోడ్స్అమల్లోకి రాకుండా కార్మికులంతా ఒక్కటై మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి అశోక్, మరెన్న, భీమన్న, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై దర్శనమిచ్చిన నారసింహుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుద్ధ చతుర్దశి ఆదివారం భూదేవి, శ్రీదేవి సమేత నారసింహుడు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణ లో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉదయాన్నే సుప్రభాత సేవ, మహాభిషేకం, స్వామివారికి సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో ఉంచి భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి సింహ వాహనంపై కొలువుదీర్చారు. సతీ సమేత స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారిని పెన్నహోబిలం ఆలయ పురవీధుల వెంబడి ఊరేగించారు. నారసింహుడు సింహ వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సింహ వాహనోత్సవానికి స్వర్గీయ అమిలినేని వెంకటప్ప కుమారులు ఆమిద్యాల గ్రామానికి చెందిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, ఎర్రి స్వామి, చిట్టిబాబు ఉభయ దాతలుగా వ్యవహరించారు. చంద్రప్రభ వాహనంపై స్వామివారు పెన్నహోబిలం బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు సాయంత్రం చంద్రప్రభ వాహనంపై ఊరేగారు. ఆలయ అర్చకులు ద్వారకానాచార్యులు ఆదేశాల మేరకు అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశిష్ట పూజలు జరిపారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారిని ప్రత్యేక పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. తదుపరి ఉత్సవమూర్తులను చంద్రప్రభ వాహనంపై కొలువుదిర్చి ప్రత్యేక పూజలు జరిపారు. తదనంతరం సతీ సమేత శ్రీవారు చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత ఖత్నాకు భారీ స్పందన



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో ఎస్ ఎస్ బి హెల్త్ కేర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఖత్నా కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఖాత్న కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అనంతపురం గఫూర్ హాస్పిటల్ డాక్టర్ గఫూర్ సబ్ మరియు డాక్టర్ అరోహి, చైర్మన్ షాకీర్, కనేకల్ పట్టణ ప్రముఖులు షేక్ ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్ డాక్టర్ నేమతుల్లా ఖాద్రీ, డాక్టర్ హనీఫ్, హఫీజ్, ఖాజీమ్ భాషా, సాహెబ్ ఇచ్చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. షేక్ గౌస్ సాబ్, పీర్ భాష, ఫజులుద్దీన్ ఆసిఫ్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## దశభుజ గణపతిని దర్శించుకున్న రిటైర్డ్ హై కోర్టు జడ్జి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన స్వయంభు దశ భుజ మహాగణపతి ఆలయాన్ని రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఆకుల శ్రీ వేంకట శేష సాయి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు విశ్రాంత జడ్జి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ పురాతన చరిత్ర, మహిమల గురించి అర్చకులు వారికి వివరించారు. అనంతరం ఆలయ అర్చకులు మహాగణపతి చిత్రపటాన్ని విశ్రాంత జడ్జి దంపతులకు ఇచ్చి, శాలువాతో సత్కరించారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో సీసీ డ్రైనేజీలు ఏర్పాటు



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివ ర్యులు పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో విడపనకల్ నందు చావిడికట్ట, పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళే దారి మీదుగా మెయిన్ రోడ్ వరకు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీసీ డ్రైనేజీ రోడ్డు పనులు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు కు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామంలో రోడ్ల పై అపరిశుభ్రత లేకుండా, ఉండాలని ప్రజ లు యొక్క ఆరోగ్యాలు ను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ ఆదేశాల మేరకు సీసీ డ్రైనేజీ రోడ్డు పనులు చేపిస్తున్నామని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో 2002 – 2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి పండుగల జరుపుకున్నారు. వారికి పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల ఆత్మసంబంధన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ఇరు వర్గాల ఘర్షణలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**డి. హీరేహళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని కల్యం గ్రామంలో ఓ భార్య భర్త గొడవ పడుతూ ఉండగా మాటా మాట పెరిగి ఇంటి పక్కనున్న చిత్రలింగ అనే వ్యక్తి రామాంజనేయులు అనే వ్యక్తిని తీవ్రంగా కొట్టడంతో అపస్మారిక స్థితిలో వెళ్లి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసుల వివరాల మేరకు శనివారం ఉదయం రామాంజనేయులు తన భార్యతో గొడవ పడగా తన పుట్టింటికి వెళ్ళిపోవాలని రామాంజనేయులు భార్య గొడవకు దిగాడు. ఈ నేపథ్యంలో ఇంటి పక్కన ఉన్న చిత్రలింగ అనే వ్యక్తి రామాంజనేయులుపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావంతో అపస్పారక స్థితిలోకి రామాంజనేయులు( వెళ్లారు. దీంతో హుటా హుటా నా రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్ కు తరలించగా, ఆదివారం ఉదయం మృతి చెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి... దీంతో గ్రామంలో కుటుంబ సభ్యులు తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ పేర్కొన్నారు.







# కాట్ బుకింగ్ @ కార్పొరేట్ దాష్టీకం..

**శ్రీ చైతన్యలో లేడీ బాస్ చెప్పిందే ఫైనల్..!**

## గ్రామీణ విద్యార్థులే లక్ష్యంగా ఫీజులుం..!

## చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:**

విద్యా సంవత్సరం 2025-26 ఇంకా ప్రారంభం కానే లేదు. అప్పుడే ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరి ముఖ్యంగా అనంత నగరంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీ జులుంకు తెగబడుతున్నాయి. తమ ధన రక్కసి జడలు విప్పి మరి గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి. రెసిడెన్షియల్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ, ట్రిల్లిస్, ఎస్సార్, కేశవరెడ్డి, రఘు, గ్లోబల్ విద్యాసంస్థలు కాట్ బుకింగ్ పేరిట ఫీజుల మోత మోగిస్తున్నాయి. ముందస్తుగానే రూ 50,000 చెల్లిస్తేనే మీ పిల్లలకు మా రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో పడక ( వసతి) ఉంటుందని, లేకపోతే ఇప్పటికే డిమాండ్ ఉన్నందున తాము ఏమి చేయలేమని లేని డిమాండును సృష్టించి మరి బెదిరింపు ధోరణికి పాల్పడుతున్నారు. ఇక శ్రీ చైతన్య విద్యాసంస్థల్లోని రెసిడెన్షియల్ వ్యవహారంలో ఆ లేడీ బాస్ చెప్పిందే ఫైనల్ గా మారింది. ఆమె ఎంత చెబితే అంత లేకపోతే అంతే సంగతులు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కాట్ బుకింగ్ పేరిట ఇంతటి దుర్భర దోపిడి జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం సిగ్గుచేటు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ కాట్ బుకింగ్ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**రూ.వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థలు...**

**నారాయణ, ట్రీల్లిస్, ఎస్సార్, కేశవరెడ్డి, రఘు, గ్లోబల్ విద్యాసంస్థల్లో ఫీజుల మోత..**

### కార్పొరేట్ దోపిడీకి కాట్ బుకింగ్ పరాకాష్ట..



కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి కాట్ బుకింగ్ పరాకాష్ట. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే శ్రీ చైతన్య వంటి విద్యాసంస్థలు పాల్పడుతున్న ఈ దోపిడీ వ్యవహారానికి జిల్లా విద్యాశాఖ అధికారులు అడ్డుకట్ట వెయ్యని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పరమేష్ హెచ్చరించారు.

**పరమేష్..**
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

### ఫీజుల దోపిడీని అరికట్టలేని విద్యాశాఖ అధికారులు..



విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కాట్ బుకింగ్ పేరిట రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఫీజుల పేరిట బహిరంగ దోపిడీకి పాల్పడు తున్నా విద్యాశాఖ అధికారులు అరికట్ట లేకపోవడం సిగ్గుచేటు. ఆర్థికంగా వెనుకబడిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు విద్యార్థి సమైక్య అండగా నిలుస్తుంది. కాట్ బుకింగ్ దోపిడీని అరికట్టని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని బీసీ సురేష్ యాదవ్ హెచ్చరించారు.

**సురేష్ యాదవ్,** విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### తీవ్రంగా నష్టపోతున్న గ్రామీణ విద్యార్థులు..



కాట్ బుకింగ్ పేరిట కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల ముందస్తు దోపిడీతో ప్రధానంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యా నికి, అవినీతికి కాట్ బుకింగ్ ప్రబల నిదర్శనం. విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడకపోతే గ్రామీణ ప్రాంత విద్యార్థుల తరఫున జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం పోరుబాట పడుతుందని సిద్దు హెచ్చరించారు.

**సిద్దు,** జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం

### విద్యాశాఖ అధికారుల అలసత్వంతో చెలరేగిపోతున్న కార్పొరేట్ విద్యాసంస్థలు..



విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ అధికారుల అలసత్వంతో చెలరేగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులను వారి తల్లిదండ్రులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నా.. అనంత విద్యాశాఖ అధికారులు చేష్టలుడికి చూస్తుండడం సిగ్గుచేటు. ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కుల్లాయి స్వామి హెచ్చరించారు.

**కుల్లాయి స్వామి,** ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

# రియల్ దందా..!

▸▸ మొదటి పేజీ తరువాయి

**భూముల ధరలకు రెక్కలు :** జిల్లా కేంద్రమైన అనంతపురం నగరానికి పామిడి 30 కిలోమీటర్లు అందుబాటు లోనే ఉండడం. పామిడి పట్టణం స్వతహాగా వస్త్ర వ్యాపారంతో అంచెలంచెలుగా ఎదగడంతో పామిడిలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో పట్టణంలోని 44వ జాతీయ రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల పొడవునా లే అవుట్లు వెలుస్తు న్నాయి. అలాగే స్థానిక కొండూరు రోడ్డు, ఎద్దులపల్లి రోడ్డు, మండలంలోని ల్లి, పీ కొండాపురం, కాళాపురం, దేవరపల్లి, నీలూరు, పొగరూరు, రామరాజుపల్లి, ఎద్దులపల్లి, రామగిరి గ్రామాల్లో సైతం వెంచర్లు వేశారు. ఖాళీ స్థలాలు 2/6 చాలు అక్రమ లే అవుట్లు వేసి ప్లాట్లు అమ్మేస్తున్నారు. దీంతో ఆ భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చేస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూమ లుగా మార్చకుండానే వెంచర్లు వేస్తున్నారు. కొన్ని లే అవుట్లకు వైసీపీ, ఎన్డీయే కూటమి నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు ఆ లే అవుట్లపై కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు లేకపోలేదు. మరికొన్ని లే అవుట్లకు అధికారులకు ముడుపులు ముడితే అనుమతులు అవసరం లేదన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో ప్రభుత్వానికి రూ. కోట్లల్లో ఆదాయం గండి పడుతోంది. అధికారుల నిర్లక్ష్యం కొనుగోలు దారులపాలిట శాపం గా మారింది. పట్టణంతో పాటు జాతీయ రహదారికి వెలసిన వెంచర్లులో దాదాపు 90 శాతం అక్రమ లే అవుట్లే ఉన్నాయన్నా అతిశయోక్తి కాదు. ముడుపులు ఇవ్వని.. నాయకుల అండ లేని లే అవుట్లపై అధికారులు డేగకన్ను వేసి చర్యలు తీసుకుంటు న్నారన్న విమర్శలు లేకపోలేదు.

**కాలువలు కనుమరుగు :** పట్టణంలో ప్రధానంగా పెద్దకాలువ, గంగిరెడ్డి కాలువలున్నాయి. అలాగే వంకలు ఉన్నాయి. అయితే రియల్టర్లు కాలువలు, వంక పోరంబోకు స్థలాలు సైతం ఆక్రమిం చి వెంచర్లులోకి కలిపేస్తున్నారు. దీంతో వందల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందక బీళ్లుగా మారుతున్నాయి. అంతేకాకుండా వర్షాకాలం వస్తే పట్ట ణంలోని నెహ్రూనగర్, బీసీ కాలనీ, నారాయణస్వామి(సంతమార్కెట్) వీధి, వెంగమనాయుడు కాలనీ, వీకే ఆదినారాయణరెడ్డి కాలనీ, చైతన్య కాలనీ, గుత్తి రోడ్డు, మదీనా కాలనీ, గుప్తాకాలనీ ఇలా ఎన్నో కాలనీలు జలమయమవుతున్నాయి. కుం డపోత వర్షాలు కురిస్తే ఆయా కాలనీ వాసుల ఇబ్బందులు వర్ణనాతీతం. జలమయమైన సమయాల్లో జేసీబీలతో ఎక్కడ పడితే అక్కడ రోడ్లు, కాలువలు ధ్వంసం చేసి నీటిని మళ్లించి అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకుంటు న్నారు. రెండు రోజుల పాటు ఆయా కాలనీలలోని నిరుపేదలకు రెండు పూటల పులిహోర పట్టాలు పంచి మానవత్వం చాటుకుంటున్నట్లు ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. అయితే నాయకులు, రియల్టర్లు తమ స్వార్థ ప్రయోజ నాల కోసం కబ్జాలు చేసిన కాలువలు, వంకలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు అధికారులు నామమాత్రంగా ఆయా అక్రమాలపై పర్యటించి నివేదికలు అందజేస్తామని తెలిపి మిన్నకుండి పోతు న్నారు. ఇలా అధికారులు, రియల్టర్లు, నాయకుల ప్రయోజనాలకు నిరు పేద ప్రజలు బలవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**రిజర్వు సైట్లు శూన్యం..? :** పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వేసిన వెంచర్లలో దాదాపు 90 శాతం పైగా లే అవుట్లలో రిజర్వు సైట్లు శూన్యం. లే అవుట్ వేసే భూమిని వ్యవసాయేతర భూ మిగా కన్వర్షన్ ఫీజు చెల్లించి మార్చుకోవాలి. నిబంధనల ప్రకారం వెంచర్లో 10 శాతం స్థలాన్ని సామాజిక ప్రజా అవసరాలకు వదలాలి. రోడ్లు, విద్యుత్ స్థంభాలు, మురుగునీటి కాలువలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం చూపాలి. అదేవిధంగా లే అవుట్లోకి వెళ్లేందుకు 45 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారి,అంతర్గత రోడ్లు కనీసం 33 అడుగుల వెడల్పుతో వేయాలి. మండలంలో ఇవేవీ అమలు కావడం లేదు. అయితే రియల్టర్లు మాత్రం సెంటు స్థలం కూడా దేనికి వదలడం లేదు. వీరి నుంచి ముడుపులు పుచ్చుకొని అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అప్రూవల్ లేని లే అవుట్లలో ప్లాట్లు కొని ఇళ్లు కట్టుకొనేవారు ఇబ్బందులకు గురికాకతప్పదని ఒకవైపు అధికారులు ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

**కన్వర్షన్ చేయించని రియల్లర్లు :** వ్యవసాయ భూముల్లో ప్లాట్లు వేయాలంటే కన్వర్షన్ చేయాలి. దీనికి లే అవుట్ స్థలం విలువలో పలు రకాల పన్నులు చెల్లించాలి. ఇవేవీ చెల్లించకుండానే లే అవుట్లు వేసి ప్లాట్లు అమ్మేస్తున్నారు. కొందరు రియల్టర్లు కన్వర్షన్ మాత్రమే చేసి ఇతరత్రా అనుమతులు ఏవీ తీసుకోకుండా విచ్చల విడిగా విక్రయిస్తున్నారు. కొను గోలు దారులు సైతం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలాంటి వాటిపై ఆయా శాఖాధికారులు చర్యలు చేపడితే రియ ల్టర్లకన్న కొనుగోలుదారులే ఎక్కువగా నష్టపోతారని పలువురు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు లే అవుట్ అప్రూవల్ ఉందా.. లేదా..? అని తెలుసుకోవడం చాలా ముఖ్యమని అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారు.

**ప్రభుత్వానికి రూ. కోట్లలో ఆదాయం గండి :** పెరిగిన భూముల ధరలకు తగ్గట్టుగా ఫీజుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం చేకూరడం లేదు. దీందో ప్రభుత్వానికి రూ. కోట్లలో ఆదాయం గండి పడుతోంది. పామిడిలో ఎకరా భూమి రూ. 1 నుంచి 5 కోట్లు పైగానే ధర పలుకుతున్నాయి.పట్టణంలోని 44వ జాతీయ రహదారికి ఇరువైపులా, కొండూరు రోడ్డు, ఎద్దులపల్లి రోడ్డు, కొండాపురం రోడ్డు, నెమళ్లపల్లి, దేవరపల్లి గ్రామ సమీపాన వేసిన లే అవుట్లకు పూర్తి స్థాయిలో దేనికి అనుమతులు లేవని అధికారులే తెలియజేస్తు న్నారు. చాలా లే అవుట్లలో అధికారులు, ఉద్యోగులు, పలు వ్యాపారస్తులు, రాజ కీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నారు. దీంతో ఆ వెంచర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి నెలకొందని బహిరంగంగా చర్చించుకుంటు న్నారు.

**కన్వర్షన్ లేని వెంచర్లపై చర్యలు : శ్రీధరమూర్తి, తహసీల్దార్, పామిడి.**



కన్వర్షన్ లేని వెంచర్లపై చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు చెల్లించిన తర్వాతనే కన్వర్షన్కు నివేదికలు సమర్పిస్తాము. కన్వర్షన్ లేని వెంచర్లలో ఎలాంటి క్రయ విక్రయాలు జరుగకుండా చట్టపరమైన చర్యలు చేపడతాము. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేశాము. రెవెన్యూ సమస్యలున్న భూముల్లో వెంచర్ వేసిన వారిపైనా పూర్తిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

**అక్రమ లే అవుట్లను అరికడతాము :**
**తేజోత్స్న, ఎంపీడీఓ, పామిడి.**



పట్టణంతో పాటు మండల పరిధిలో వేసిన అక్రమలే అవుట్లపై తగిన చర్యలు తీసుకుని అరికడతాము. పట్టణంలో కొన్ని వెంచర్లకు మాత్రమే పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయి. ఇప్పటికే పలుమార్లు అక్రమ లే అవుట్లలో కొనుగోలు చేయరాదని సూచించాము. రియల్టర్లకు నోటీసులు జారీ చేస్తాము. నిబంధనలు ప్రకారం ఉంటేనే అనుమతులు మంజూరు చేస్తాము.

# నేడు గార్లదిన్నెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - గార్లదిన్నె మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : నేడు గార్లదిన్నెలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గార్లదిన్నె మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. గార్లదిన్నె మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గార్లదిన్నె తహసిల్దార్ ఈరమ్మ కోరారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నేడు రక్తదాన శిబిరం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారతదేశ రక్షణలో ఆపరేషన్ సింధూర్ యుద్ధ భూమిలో వీర జవాన్ ఎం.మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఈ అమరవీరుడు త్యాగాన్ని భారతజాతి మరువలేనిది. వీర జవాన్ ఎం.మురళి నాయక్ కి అశ్రునివాళి తో సోమవారం (12/05/2025) ఉదయం 8:00 గంటలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అనంతపురం వారి ఆధ్వర్యంలో వివిధ ఎన్జీవోస్ తో కలిసి మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నాము అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డా.వినోద్ కుమార్.వి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యం గా ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని శ్రీ ధన్వంతరి హాల్ లో ఉదయం 8:00 గంటలకు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో నింకంపల్లిలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుర ప్రజలపైన ఆ లక్ష్మీ నరసింహ స్వామి వారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాయల్ గోపాల్, ఆలయ కమిటీ మెంబర్లు నాగరాజు, లక్ష్మీ రెడ్డి, గోపి, కృష్ణ టీడీపీ నాయకులు దుర్గా నవీన్, డైమండ్ బాబా, ఫాజిల్, జియా , భక్తాదులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని ముఖ్య పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లు, ఆర్టీసీ బస్సులు, రైళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, తదితర జనసమ్మర్ధ ప్రదేశాలలో ఆయా పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఒక ప్రాంతంలోకి ఆకస్మికంగా ప్రవేశించి ఆయా ప్రదేశాల్లో గుమిగూడిన వ్యక్తుల లగేజ్లు, బ్యాగుల్లో మద్యం, గంజాయి, డ్రగ్స్, బాంబులు, ఇతర పేలుడు వస్తువుల గురించి కుణ్ణంగా తనిఖీ చేశారు. వారి వ్యక్తిగత గుర్తింపు కార్డులను పరిశీలించి, వారు ఏ ప్రాంతం వారు?, ఈ ప్రాంతానికి ఎందుకు వచ్చారు? ఎక్కడ ఉంటున్నారు? ఎక్కడి నుండీ ఎక్కడికి ఎందుకు ప్రయాణిస్తున్నారు, తదితర విషయాలను వారికి అసౌకర్యం కల్గకుండా ఆరా తీశారు. వారు చెప్పిన విషయాలను పూర్తిగా నిర్ధారణ చేసుకుని పంపారు. అసాంఘిక శక్తులను అణిచి వేయాలనే లక్ష్యంతో భద్రత చర్యలు చేపట్టారు. పోలీసు అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు, సంబంధిత ఆయా పోలీసు స్టేషను సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు.





# మురడి అంజన్న సేవలో కలెక్టర్ వినోద్ కుమార్ దంపతులు

## - పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాదాయ శాఖ అధికారులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. కలెక్టర్కు ఆలయ ఈవో నరసింహారెడ్డి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో కలెక్టర్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం స్వామివారి కు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. కలెక్టర్ ను ఈవో నరసింహారెడ్డి శాలువాతో, పూలమాలలతో సత్కరించి ఆంజనేయస్వామి ప్రతిమను అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ పాల్గొన్నారు.



# దేశ యువతకు జవాన్ మురళి నాయక్ స్ఫూర్తిదాయకం..

## - మురళి నాయక్ మృతి దేశానికి తీరనిలోటు

## - నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్: దేశ రక్షణలో భాగంగా ఇటీవలే ప్రాణాలు కోల్పోయిన భారత ఆర్మీ జవాన్ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన మురళి నాయక్ పార్తివదేహానికి మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత తలతో కలసి ఆదివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మురళి నాయక్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మంత్రులతో కలిసి మురళి నాయక్ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ధైర్యం చెప్పారు. మురళి నాయక్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి., ఉమ్మడి అనంతపురం జిల్లా ల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులలో న్యాయం చేయాలి

## - పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ కమిషనర్ కు పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీపీఎస్సీ ద్వారా 2014 లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ నియమితులైన పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులలో న్యాయం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మాజీ కమిషనర్, ప్రస్తుత పత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులుకు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు జిల్లా ఆలూరులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించి గ్రామపంచాయతీల రీ గ్రూపింగ్ జరుగుతుందని, 2014లో నియమితులైన పంచాయతీ కార్యదర్శుల కు పదోన్నతులు, హెూదా, జీతభత్యాలలో అన్యాయం జరుగుతుందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు. వెంటనే ఎమ్మెల్యే రామాంజనేయులు స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ముఖ్యమంత్రి , ఉప ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి డైరెక్ట్ రిక్రూట్మెంట్ కార్యదర్శులకు సముచిత స్థానం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, అనంతపురం, నెల్లూరు, కర్నూల్, కడప జిల్లాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, అనంతపురం నుండి భీమేష్, నాగరాజు, మహేష్, రాము, మురళి, అరుణ్, నెల్లూరు జిల్లా నుంచి శ్రీనివాస్, లెనిన్,కర్నూల్ జిల్లా నుంచి బాలన్న, నబి, జిలాన్ బాషా, మల్లికార్జున , తదితరులు పాల్గొన్నారు.



# హజ్ యాత్ర అత్యంత పవిత్రమైనది..

## - నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హజ్ యాత్ర అత్యంత పవిత్రమైనదని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని చాందిని మసీదులో హజ్ యాత్రికులకు జిల్లా నుంచి బయలుదేరుతున్న సందర్భంగా వారిని యాత్రకు వెళుతున్న సందర్భంగా ప్రత్యేక దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని యాత్రలో ఎంతో కఠోర నిష్టతో అత్యంత పవిత్రతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో శాంతి నెలకొనేందుకు పెద్ద ఎత్తున హజ్ యాత్రికులు దువా ను ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. హజ్ యాత్రకు వెళుతున్న వారితో కలిసి ప్రత్యేక దువా ఆచరించారు. వారికి ప్రత్యేకంగా ఆలింగనం చేసుకొని దేశం రాష్ట్రం జిల్లా ప్రశాంతంగా ఉండేందుకు ప్రత్యేక దువా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, కార్పొరేటర్లు రహంతుల్లా, ఇసాక్ మదిని, మౌలానా హారూన్ రషీద్, మసీదు కమిటీ సభ్యులు హాజీ మునీర్, షబ్బీర్, వైయస్ఆర్సీపీ నేతలు షేక్షావలి , ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సమైక్యతను చాటాల్సిన సమయం ఇది

-అగ్నివీర్ జవాన్ మురళి నాయక్ ఆత్మ శాంతి కోసం ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన
-పాల్గొన్న పరిటాల శ్రీరామ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇండియా-పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మన దేశ సమైక్యతను చాటాల్సిన సమయం ఇది అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అగ్నివీర్ జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా ధర్మవరంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. గాంధీనగర్ నుంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ఈ కొవ్వొత్తుల ప్రదర్శన సాగింది. అక్కడ జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గోరంట్ల మండలం కల్లి తండా కు చెందిన అగ్నివీర్ జవాన్ మురళీ నాయక్ పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో చనిపోవడం చాలా బాధాకరమన్నారు. 25 ఏళ్ల వయసులో దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచర్ల ఓబిరెడ్డి, సిఐలు రెడ్డప్ప, నాగేంద్ర ప్రసాద్ టిడిపి పట్టణాధ్యక్షుడు సుధాకర్, సంధా రాఘవ, చింతపులుసు పెద్దన్న, గొర్తి మహేష్ చౌదరి, కొత్తపేట ఆది, విజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వృథా కాదు నీ మరణం: రామగిరి టిడిపి నాయకులు

-వీర జవాన్‌కు ఘన నివాళులు...



**రామగిరి మేజర్ న్యూస్** దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మరణం వృథా కాదు అని రామగిరి మండలం టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి జై జవాన్ అని నినాదంతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ముష్కరుల దాడిలో వీరమరణం పొందిన మన తెలుగు బిడ్డ అయినటువంటి వీర జవాన్ మురళి నాయక్ వీరవందనాలు అర్పిస్తూ నీవు చేసిన త్యాగం దేశం ఎప్పటికీ గుర్తు పెట్టుకుని ఉంటుంది దేశం నిన్ను చూసి గర్విస్తుంది అని వారు ఈ సందర్భంగా కన్నీటిపర్యంతమయ్యారు . నిన్ను కన్న నీ తల్లిదండ్రులే కాక యావత్ అఖండ భారతావని దుఃఖసాగరంలో మునిగిపోయింది . నీవు చూపిన గుండె ధైర్యం తెగింపు ప్రతి భారతీయుడు ఒక వీర జవాన్ ఐ పోరాడాలి ఓ వీరుడా అందుకో మా వీర వందనాలు అని వారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసులు, కంచి కుంట దుర్గప్ప , క్రాంతి, ఆవులు ముత్యాలు, కోనంకి గోపాల్, మాదాపురం లింగమయ్య , నర్రా వెంకటేష్, వడ్డే నాగరాజ్, చిన్న అక్కులప్ప . , గొల్ల నరసయ్య , సరిపుటి నరసింహులు, ఎంవి భాస్కర్ గౌడ్, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రి యల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత తదితరులు పాల్గొన్నారు, కల్లి తండాలోని నివాసం వద్ద మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. వీరజవాన్ మురళీ నాయక్ కు జై, భారత్ మాతాకి జై, వందేమాతరం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అగ్నివీర్ మురళీ నాయక్ భౌతిక కాయానికి నివాళు లర్పించి, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీసంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ముగిసాయి.

## అశ్వవాహనంపై ఊరేగిన చెన్నకేశవుడు



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలుఅత్యంత వైభవంగా జరిగాయి. శ్రీలక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్స వాలలో భాగంగా 8 వ రోజు చెన్నకేశవస్వామి ఆదివారం సాయంత్రం 6గంటలకు అశ్వవాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఉదయం 6గంటలకు పుష్పమంటపంపై, 10గంటలకు వసంతోత్సవం, సాయంత్రం చెన్నకేశవుడు ఊరేగు తున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పోరాళ్లపుల్లయ్యశిష్యబృందంసభ్యులు సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయఅధాక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టిజగదీష్, ఈఓవెంకటేశ్వర్లు ఉన్నారు.

## దేశం కోసం పోరాడి వీరమరణం పొందిన మురళి నాయక్‌కు జోహార్లు

-వారధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సర్కిల్ నందు, మానవహారం ఏర్పడి కొవ్వొత్తులు వెలిగించి అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన యువ జవాన్ మురళి నాయక్ వీర మరణాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదనీ ఆపరేషన్ సింధూర్‌లో శత్రు మూకలతో పోరాడి జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో వీర మరణం పొందిన మీ త్యాగం భారతదేశానికి గర్వకారణమన్నారు. తన తోటి భారతీయుల రక్షణ కొరకు, భరతమాత సేవలో తన ప్రాణాలను ధారపోసి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వీరి తల్లిదండ్రుల జ్యోతిబాయ్, శ్రీ రామ్ నాయక్ ల కి ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారధి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నిమ్మకాయల రాము, అశ్వత్ నారాయణ, రాఘవేంద్ర, వెంకటేష్, అశోక్, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దేశం నిన్ను చూసి గర్విస్తోంది..

రామగిరి యువత ఘన నివాళులు..



**రామగిరి మేజర్ న్యూస్** దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మరణం వృథా కాదు అని రామగిరి మండలం యువత పేర్కొన్నారు. మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతి ర్యాలీ నిర్వహించారు. మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి జై జవాన్ అని నినాదంతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ముష్కరుల దాడిలో వీరమరణం పొందిన మన తెలుగు బిడ్డ అయినటువంటి వీర జవాన్ మురళి నాయక్ వీరవందనాలు అర్పిస్తూ నీవు చేసిన త్యాగం దేశం ఎప్పటికీ గుర్తు పెట్టుకుని ఉంటుంది దేశం నిన్ను చూసి గర్విస్తుంది అని వారు ఈ సందర్భంగా కన్నీటిపర్యంతమయ్యారు . నిన్ను కన్న నీ తల్లిదండ్రులే కాక యావత్ అఖండ భారతావని దుఃఖసాగరంలో మునిగిపోయింది . నీవు చూపిన గుండె ధైర్యం తెగింపు ప్రతి భారతీయుడు ఒక వీర జవాన్ ఐ పోరాడాలి ఓ వీరుడా అందుకో మా వీర వందనాలు అని వారు నివాళులర్పించారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ..

బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహమూర్తి



**రామగిరి మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న డీఎస్సీ ఉద్యోగ పరీక్షలకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డి ఎస్సీ అభ్యర్థులకు ఆన్లైన్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రామగిరి బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ నరసింహమూర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా డీఎస్సీ ఉద్యోగ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆసక్తి కలిగిన బిసి కులానికి చెందిన డీఎస్సీ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసి కుల ధ్రువీకరణ కలిగి, టెట్ అర్హత సాధించి ఉండాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ లోపల దరఖాస్తులను ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని, ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ నరసింహమూర్తి తెలియజేశారు.

## వీర జవాన్ ఆత్మకు శాంతి కలగాలి.

-మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ.



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత్-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళీనాయక్. ఆత్మకు శాంతికలగాలని మానవతా స్వచ్ఛం సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ శాంతిర్యాలీ కాలేజ్ సర్కిలలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నుంచికాజ్యోతి, ఎన్టీఆర్సర్కిల్, గాంధీసర్కిల్, అంజుమన్ సర్కిల్‌మీదుగా తిరిగి కాలేజ్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా వీర జవాన్ మృతిపట్లసంతాపంప్రకటించారు. దేశం కోసం మురళి నాయక్ ప్రాణాలు అర్పించారన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం..

-138మంది శస్త్రచికిత్సలకు ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచితకంటి వైద్యశిబిరంలో 138 మంది కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయసింహ తెలియజేశారు. ఈ వైద్యశిబిరంలో బెంగుళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రివైద్యులు 173 మందికి పరీక్షలు నిర్వహించి ఇందులో 138 మంది ఎంపిక చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ వైద్యశిబిరం పిన్ను సూర్యనారాయణ జ్ఞాపకార్థం భార్య వసుంధర, కుమారులు సురేష్ బాబు, సునీల్ కుమార్ దాతృత్వంతో జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్‌కశాధికారి సుదర్శనగుప్తా, ఉ పాధ్యక్షుడునరేంద్రరెడ్డి, సభ్యులు శివయ్య, సుశీల, రమేష్‌బాబు, కొండయ్య, రామకృ ష్ణ, కృష్ణమూర్తి, మనోహరగుప్తా, ఉట్టి నాగరాజు, రామిరెడ్డి, శ్రీనివాసులు ఉన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ షీన 210 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 72 మందిని కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతి నాయుడు పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్, ఉపాధ్యక్షుడు పత్రా శ్రీనివాసులు, కోశాధికారి షేక్షావలి, జిల్లా చైర్పర్సన్ మురళికృష్ణ, సహాయ కార్యదర్శి రోషన్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

### – 22 సంవత్సరాల తర్వాత జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండలం పరిధిలోని నీడిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002- 03 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమెంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు, రాజశేఖర్, వెంకట రమణ వెంకటరాముడు సుబ్బన్న మస్తాన్ క్రీడా ఉపాధ్యాయుడు నాగరాజు బాలకృష్ణ తదితర ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరవపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో 2002- 03బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏటి గంగమ్మ ఆలయానికి వాటర్ ట్యాంకు వితరణ



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రానికి సమీపాన ఉన్న ఏటి గంగమ్మ ఆలయానికి ఆదివారం రజక సంఘం అధ్యక్షులు గొందిపల్లి జీవి రమణ, ఉపాధ్య క్షులు కుమ్మర పేట రవి, బీసీ సెల్ అధ్యక్షు లు తలుపుల నారాయణ, రజక సంఘం నాయకులు ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం ఏటి గంగమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం జరుగుతోంది. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తారని, భక్తులకు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉచితంగా 500 లీటర్ల వాటర్ ట్యాంకు వితరణ గావించడం జరిగిందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నీటి ట్యాంకు ఏర్పాటు చేసిన రజక సంఘం నాయకులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వీర జవాన్‌కు ఘన నివాళి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : దేశ సరిహద్దులో భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశ రక్షణ కోసం జవాన్ మురళి నాయక్ వీరమరణం చెందారు. వీరమరణం చెందిన జవాన్ మురళి నాయక్ కి ప్రెస్ క్లబ్ నందు ఆదివారం మీడియా మిత్రులు ఘన నివాళులర్పించారు. మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి మీ సేవలు ఈ దేశానికి నిలువెత్తు నిదర్శనమని దేశం, జాతి ఎప్పటికీ మరవదని కొనియాడారు. అనంతరం జైహింద్, మురళి నాయక్ అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా సోదరులు, గోపీనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, షాజహాన్, భుజంగరావు, సంతోష్ రెడ్డి, సాదిక్, ఫయాజ్, ఫిరోజ్, మహబూబ్ బాషా, ఉన్నారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఆన్లైన్ శిక్షణ

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఆన్లైన్లో శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమ అధికారి తెలిపారు. వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అభ్యర్థులు ఈ నెల 15 లోపు ఉచిత ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార అధికారిని నిర్మల జ్యోతి ఆదేశాల మేరకు ఎన్ పీ కుంట, తలుపుల మండలం లోని అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ ఆంజనేయులు తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారిని నిర్మలా జ్యోతి ద్వారా సమాచారాన్ని తెలుసుకోవచ్చు అన్నారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు ప్రశాంతి రైల్వే స్టేషన్ నందు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పుట్టపర్తి, కొత్తచెరువు సీఐలు సునీత, సురేష్ తో పాటు పుట్టపర్తి రూరల్, బుక్కపట్నం ఎస్సై లు తనిఖీలలో పాల్గొన్నారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నిలిచి ఉన్న బస్సులలో ప్రయాణికుల యొక్క బ్యాగులను తనిఖీలు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి విదేశీ భక్తులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టారు. అంతకుమునుపు ప్రశాంతి రైల్వే స్టేషన్ నందు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను విచారించి బ్యాగులను తనిఖీ చేశారు.



# సిహెచ్ఓల సమస్యలు పరిష్కరించండి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: సిహెచ్ఓ ల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరసన 13వ రోజులు చేరింది. ఆదివారం జిల్లా వైద్య కార్యాలయం ముందు సిహెచ్ ఓల నిరసనలో భాగంగా నినాదాలను విని మంత్రి నారా లోకేష్ దగ్గరకు పిలిచి సమస్యలపై ఆరాతీశారు. ఆదివారం మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా వారికి వినతి పత్రం అందజేసేందుకు సిహెచ్వోలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు బారులు తీరారు. ఈ క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని సమస్యలు తలెత్తకుండా వారిని కార్యాలయం ఆవరణ లోపలికి పంపించి గేటు వేశారు. అక్కడ నుంచే ప్ల కార్డులు పట్టుకుని వుయ్ వాంట్ జస్టిస్ అంటూ సిహెచ్వోలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో రోడ్డుపై వాహనంలో వెళ్తున్న నారా లోకేష్ వారి నినాదాలను విని వారిని బయటికి పంపించాలని పోలీసులకు సూచించడంతో కొందరు సిహెచ్వోలు మంత్రి నారా లోకేష్ దగ్గరకు వచ్చి సమస్యలు విన్నవించి వినతిపత్రం అందజేశారు. శాంతియు తంగా నిరసనలు తెలియజేస్తున్న మా సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలన్నారు. చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లు కార్తీక్ రెడ్డి, విజయ్ భాస్కర్, అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మృతికి దేశమంతా నివాళులు

### – రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు – ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు



తనకల్లు, మేజర్ న్యూస్ : పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులను ఏరీ వేస్తుండగా, శత్రువులకు ఎదురొడ్డి నిలిచి ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మరణం భారతదేశమంతా ఘన నివాళులర్పించినట్లు ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య, రాంప్రసాద్ నాయక్ లు కొనియాడారు. అమరుడైన మురళి నాయక్ అంత్యక్రియలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పాల్గొన్న మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు సవితమ్మ, బాల వీరాంజనేయ స్వామి నివాళులర్పించడం తో పాటు కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. అలాగే కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున 50 లక్షలు అందించడం తోపాటు కుటుంబానికి భరోసా గా ఉంటామని హామీ ఇవ్వడం అభినందనీయమని వారితో పాటు దాసు, బసెట్టి రవీంద్ర, కోటకొండ కిష్టప్ప, సంపంగి గోవర్ధన్ తెలిపారు.

## సి9 రెస్టారెంట్ ప్రారంభోత్సవం



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పాత స్టేషన్ సమీపంలో నూతన సదుపాయాలతో నూతనంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన సి9 ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభ కార్యక్రమానికి మండల ప్రజలు పాల్గొన్నారు. సీ9 నిర్వాహకులు చెవిటి చంద్రశేఖర్ రెడ్డి ఫ్యామిలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అందుబాటులో ఆరోగ్యకరమైన నాటుకోడి పులుసు, చిల్లిగార వంటి స్పెషల్ వంటకాల తో సరసమైన ధరలకు లభించునని, అన్ని రకాల కార్యక్రమాలకు ఆర్డర్లపై డోర్ డెలివరీ సదుపాయం కలదని, తమ రెస్టారెంట్ కు విచ్చేసి రుచులు ఆరగించాలన్నారు. కార్యక్రమంలో ఆహ్వానితులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర జవాను మురళి నాయక్‌కు టిడిపి నాయకుల నివాళి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: దేశం కోసం ప్రాణాలు అర్పిం చిన ఆర్మీ జవాన్ నాయక్ పార్థివ దేహంకు శింగన మల నియోజకవర్గం టిడిపి నాయకులు నివాళు లర్పించారు. ఆదివారం గోరంట్ల మండలం స్వగ్రామం కళ్లి తండాలో వీర జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో జరిగాయి. ఈ అంత్యక్రియలకు శింగనమల నియోజకవర్గం టీడీపీ నేతలు ఉమ్మడి అనంతపురం జిల్లా అడీసీసీ బ్యాంకు చైర్మన్ ,ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి , ద్విసభ్య కమిటీసభ్యుడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , టీడీపీ నాయకులు అనిల్ కుమార్ చౌదరి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


## స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో శ్రమిద్దాం

### – టీడీపీ మండల ఇంఛార్జి గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఏడాదిలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో సమన్వయం తో శ్రమించి విజయం సాధించాలని టీడీపీ మండల ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందుతో కలిసి ఆయన మండల టీడీపీ నాయకు లుతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గుత్తి పర్య టనకు వస్తున్నారన్నారు. పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, హెచ్చెల్సీ ఉత్తర కాలువ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ వెంకటేష్ జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహస్వామి జయంతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలం మల్లాపురం గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ లక్ష్మీనవనరసిం హస్వామి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి శ్రీ లక్ష్మీనవ నరసింహ స్వామికి ఉద యం సుప్రభాత సేవ, పంచామృ తాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం శాంతి హెూమం, సామూహిక తులసీ అర్చన గావించారు. మహామంగళహారతి అనంతరం తీర్థప్రసాద వినియోగం గావించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, కోశాధికారి సత్యానారాయణ, నరసింహులు, గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో వీర జవాన్

# మురళీనాయక్ అంత్యక్రియలు

### పటిష్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన అంత్యక్రియలు...

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పాక్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివారం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో, పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య వీర జవాన్ అంతక్రియలు స్వగ్రామమైన కల్లి తండాలో ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ ,పవన్ కళ్యాణ్ , హెూంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని ప్రసాద్, సత్య కుమార్ సవితమ్మ , ఎంపీ ,ఎమ్మెల్యేలు పలువురు ఈ అంత్యక్రియల్లో పాల్గొని వీర జవాన్ మురళి నాయక్ నివాళులర్పించారు. జిల్లా పోలీస్ శాఖ మరియు మిలటరీ సైనిక బృందం, బ్యాండ్ వాయిద్యాలతో ఊరేగింపుగా అంత్యక్రియలు నిర్వహించే వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. అధికారిక లాంచనాల ప్రకారం సైనికులు మరియు పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపి కొద్దిసేపు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు.



అనంతరం మంత్రులు, జిల్లా కలెక్టర్ తోపాట,జిల్లా ఎస్పీ వి.రత్న పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది సమన్వయంతో వీర జవాన్ అంత్యక్రియలు ప్రశాంతంగా ముగిసే విధంగా విధులు నిర్వర్తించారు. జిల్లా ఎస్పీ అంత్యక్రియలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన అందరికీ ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ

ఫోన్ నెంబర్: 63011 07116


## డిప్యూటీ సీఎం, మంత్రులకు ఘన స్వాగతం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** వీర జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలలో పాల్గొనడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్‌లు శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేశారు. ఆదివారం ఉదయం 7:30 గంటలకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానం ద్వారా శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు శ్రీ సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి నారా లోకేష్ రహదారి మార్గం గుండా గోరంట్ల మండలంలోని కల్లి తండాకు వెళ్లారు. ఎనిమిదిన్నర గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీ సత్య సాయి విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో



జనసేన పార్టీ నాయకులు టీసీ వరుణ్, చిలకం మధుసూదన్ రెడ్డి, పత్తి చంద్రశేఖర్ తదితరులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి పవన్ కళ్యాణ్ రహదారి మార్గము గుండా కల్లి తండాకు వెళ్లారు. వీర జవాన్ మురళి నాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం పవన్ కళ్యాణ్ 11:30 గంటలకు కల్లి



తండా నుంచి శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి చేరుకుని ఇక్కడి నుంచి గన్నవరం వెళ్లారు. మురళి నాయక్ అంత్యక్రియలు అనంతరం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి చేరుకుని ఇక్కడి నుంచి విమానం ద్వారా హైదరాబాదు వెళ్లారు. నారా లోకేష్ వెంట శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉన్నారు.



### ఖాద్రీశుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వా మి దర్శనానికి ఆది వారం భక్తులు. స్వామివారి జయం తిని పురస్కరించు కొని తెల్లవారు జా ము నుంచే స్వామి వారి దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. కర్ణాటక రాష్ట్రం నుంచి స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో తరలి రాగా, స్వామి వారి ఆలయం భక్తులతో కిటికీటలాడిం ది.స్వామివారి ఇలవేల్పులు కళ్యాణ కట్ట లో తలనీలాలు సమర్పిం చి, తులాభారం ద్వారా మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దర్శనం ఉచిత దర్శనం క్యూలై న్లు ఏర్పాటు చేసి స్వామివారి దర్శనాన్ని ఆలయ అధికారులు భక్తులకు కల్పించారు. దర్శనం అనంతరం భక్తులకు స్వామి వారికి తీర్థప్రసాదాలు వితరణతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

### రైల్వే కోడూరు ఎమ్మెల్యేను కలిసిన జెసి

అనంతపురం మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు ఎమ్మెల్యే నిప్పు అరవ శ్రీధర్ ను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి ఆర్ అండ్ బి బంగ్లాలో ఆయన రైల్వే కోడూరు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ముచ్చటలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జవాన్ మురళి నాయక్ మృతి దేశానికి తీరని లోటు

- మురళి నాయక్ మృతదేహానికి ఘన నివాళులు
- జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

మడకశిర మేజర్ న్యూస్: దేశ రక్షణలో భాగంగా శత్రువులను చంపి అమరుడైన జవాన్ మురళి నాయక్ అంత్యక్రియల కార్యక్రమాన్ని తన స్వగ్రామమైన గోరంట్ల మండలం కల్లి తండాలో ఆదివారం ప్రభుత్వ అధికారుల లాంచనాలతో అంత్యక్రియల కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవాన్ మురళి నాయక్ భౌతికకాయానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మురళి నాయక్ కుటుంబ సభ్యులను వారు ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓవైపు ఉప్పొంగే గర్వం మరోవైపు గుండెలు పగిలే బాధ ప్రస్తుతం జవాన్ మురళి నాయక్ మరణం ద్వారా కనిపిస్తున్న సందర్భాలుగా ఆయన పేర్కొన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ తన



మరణంతో దేశానికి కీర్తి తెచ్చాడన్నారు. ఆయన ధైర్య సాహసాల గురించి ప్రజలందరూ చెప్పుకునే స్థాయికి వెళ్లాడన్నారు. ఒక సైనికుడికి ఎన్ని అవార్డులు రివార్డులు వచ్చిన వీరమరణం కంటే గొప్ప అవార్డు లేదన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో మన దేశానికి రక్షణ కోసం నిలబడి ప్రాణాలు అర్పించి మురళి ఉన్నత శిఖరాల్లో నిలిచాడన్నారు. అయితే ఉన్న ఒక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల ఆవేదనను ఎవరు తీర్చలేమని, మురళి ఆత్మకు శాంతి కలిగేలా యావత్ భారతావని ప్రార్థిస్తోందన్నారు. 25



సంవత్సరాలకే తన ప్రాణాన్ని దేశానికి అర్పించడం అన్నది ఎంతో గర్వకారణం అన్నారు. మురళి తండ్రి కూడా తన కొడుకు దేశం కోసం ప్రాణాలు అర్పించాడని అందుకు గర్వంగా చెబుతున్నారని, కానీ అదే సందర్భంలో ఉన్న ఒక్క కొడుకును కోల్పోవడాన్ని మురళి తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపో తున్నారన్నారు. మురళి మరణం దేశంలో యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. అమరుడైన మురళి కుటుంబాన్ని పరామర్శించడానికి సోమవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కల్లి తండాకు విచ్చేస్తున్నా రన్నారు.

# మురళీ నాయక్ వీర మరణాన్ని భారత జాతి మరచిపోదు

**-ఆపరేషన్ సిందూర్‌లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన మురళీ నాయక్ త్యాగం భారతదేశానికి గర్వ కారణం**
**-మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన యువ జవాన్ వీర మరణంతో దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించా రనీ మాజీమంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు, తన తోటి భారతీయుల రక్షణ కొరకు, భరతమాత సేవలో తన ప్రాణాలను ధారపోసి అమరుడైన వీర జవాన్ (మురళి నాయక్) ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వీరి తల్లిదండ్రులు జ్యోతిబాయ్ కి శ్రీరామ్ నాయక్ కి ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అమరవీరుడు, గిరిజన ముద్దుబిడ్డ, ఆర్మీ జవాన్ శ్రీ (మురళి నాయక్) పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషా, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, జడ్పీటీసీ పాలే జయరామ్ నాయక్, సర్పంచ్ వాసు నాయక్, మండల కన్వీనర్ వీరనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర్ మరియు జిల్లా లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులకు హంద్రీనీవా నీరు ఇచ్చి సూక్ష్మ సేద్యాన్ని అమలు జరపాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం ధోనిముక్కల గ్రామం నందు సిపిఐ పార్టీ రూరల్ మండల నాలుగవ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి పి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహా సభలకు ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, జనసేన రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి, గుత్తి మండల కార్యదర్శి రాందాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి పాల్గొన్నారు. ఈ మహాసభలలో ముఖ్యంగా పాకిస్తాన్ కి ఇండియాకి జరిగిన యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించినటువంటి సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ కి చిత్రపటానికి నివాళులర్పించి తదనంతరం సమావేశం ప్రారంభించడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సమస్యల పైన అనేక పోరాటాలు నిత్యం చేస్తూనే ఉంది. కావున పార్టీ సభ్యులందరూ గ్రామాలలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశలో పార్టీ మరింత ముందుకు పోవాలని మాట్లాడడం జరిగింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఇప్పుడు ఉన్నటువంటి పాలక ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలను రాష్ట్ర ని అభివృద్ధి పరిచే దిశలో గాని, ఆలోచన విధానాలు ఉన్నాయి. కానమన కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా ప్రతి ఒక్కరూ ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో, ఆ సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వానికి తెలిసే విధంగా కార్యక్రమాలు పూలుకోవాలని కొన్ని అంశాలను తీర్మానం చేయడం జరిగింది. ములకలపెంట, తండా, ఎన్ కొట్టాల, కొంగనపల్లి, తదితర గ్రామాలకు హంద్రీనీవా నీళ్లు ఇవ్వాలని, రాగులపాడు కాలవ పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. గుంతకల్లు రూరల్ మండలంలో నుంచి చెరువుల అన్నింటికీ హంద్రీనీవా నీరు ఇచ్చి, ఉరవకొండ నియోజకవర్గం తరహాలో సూక్ష్మ సేద్యాన్ని గుంతకల్ రూరల్ మండలంలో కూడా అమలు జరపాలన్నారు. ఇలాంటి వివిధ సమస్యలపై తీర్మానాలు చేసుకోవడం జరిగినది. ఈ మహాసభలలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శాఖ కార్యదర్శులు మరియు గ్రామాలలో ఉన్నటువంటి పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధోనిముక్కల శాఖ కార్యదర్శి నాగేంద్ర, మనోహర్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, నాగరాజు, గోవిందు, నాగరాజు, ఎన్ కొట్టాల, ఉమర్ భాష, సయ్యద్ బాషా, జి కొట్టాల సహాయ శాఖ కార్యదర్శి సూర్యనారాయణ, తిమ్మాపురం సంగమేష్, రాముడు, మల్లెనాపల్లి వెంకట్ రాముడు, చేతి వృత్తుల సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శుల గంగాధర్, గురు స్వామి, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్, దవుల, డైమండ్ నూరు, నూర్ భాషా, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సిపిఎం అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి నారాయణరెడ్డి మృతి

**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండలం సిపిఎం అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి నారాయణరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి భౌతికాశానికి రైతు సంఘం జెండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబానికి రైతు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్ రామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఎస్ కరీము రాధాకృష్ణ వీరప్పమల్లికార్జున వెంకటేశులు వెంకటేశులు జంగాలపల్లి పెద్దన్న తదితరులు నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ కామ్రేడ్ నారాయణ రెడ్డి గారు నిత్యం పేద ప్రజల కోసం రైతుల కోసం రైతాంగ గిట్టుబాటు ధరల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు చేయడానికి ఎంతో కృషి చేసేవారు అన్నారు పేద ప్రజల మధ్యనే ఉంటూ పేదలు అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరుకునే వారన్నారు పేదల అభివృద్ధి చెందితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గ్రామ గ్రామాలు తిరిగి రైతు సంఘం అభివృద్ధి కోసం తన వంతు ఎంతో కృషి చేసేవారు అన్నారు ఇలాంటి వ్యక్తులు చనిపోవడం చాలా బాధాకరమని నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని వారికి సానుభూతిని ప్రకటిస్తూ సంతాపాన్ని తెలియజేయడం జరిగిందన్నారు



## పేరూరులో ఘనంగా గుంటు ఓబులేసు స్వామి విగ్రహ ప్రతిష్ట...



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరు పంచాయితీ పేరూరు గ్రామంలో గత రెండు రోజులుగా గుంటు ఓబులేసు స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వేద పండితుల మధ్య ఘనంగా గుంటు ఓబులేసు స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. స్వామివారి మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు దేవస్థాన కమిటీ వారిచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## రెండవ రోజు అయ్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కేశవనగర్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయ ప్రారం భోత్సవవేడుకలను రెండవ రోజు ఆదివారం గురుస్వాములు విజయ్‌కుమార్, జయప్రకాశ్ ఆద్వర్యంలో జరిగింది. నవగ్ర హ మండప రాధనం, ప్రదాన కలశరాదనం, అగ్నిప్రతిష్ట మహాగణపతి, నవగ్రహ, దేవత, సుబ్రమణ్యం,మూలతంత్రం తదితర పూజా కార్యక్రమాలతోపాటు హెూమాలు జరిగాయి. సాయంత్రం ఆలయం నుంచి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలదారులు అధికసంఖ్యలో ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని సిద్దయ్యగుట్టలో వెలసిన శ్రీలక్ష్మీనరసిం హస్వామి జయంతి వేడుకలను ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల పూలతో అలంకరణలు ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్తాన్తో పోరాడుతున్నభారత సైనికులకు ఆయయి ఆరోగ్యాలు ప్రసాదించాలని, అలాగే యుద్ధంలో విజయంతో భారత సైనికులు తిరిగి రావాలని కమిటిసభ్యులుప్రార్థించారు.

## సి ఆర్ సిని ప్రకటించాలి



**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్**

**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను నియమించి వెంటనే పీఆర్సీ ప్రకటించాలని యూటీఎఫ్ ప్రదానకార్యదర్శికేఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డిలు డిమాండ్చేశారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ యూటీఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటుచేయాలని, ఒక వేళ కమీషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30 శాతం మద్యంతర భృతి ప్రకటిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి మనోహర్, నాయకులు లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి, బిల్లే రామాంజనేయులు, సకల చంద్రశేఖర్, పెద్దకోట్ల సురేష్, కృష్ణ తేజ మొదలైన నాయకులు పాల్గొన్నారు.

తేజ విద్యాసంస్థల వినూత్న ఆలోచన...

## ఆర్మీ వారి పిల్లలకు ఉచితంగా ఇంటర్మీడియట్ విద్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ అనంతలో అత్యుత్తమ కళాశాలలో ఒకటైన తేజ జూనియర్ కాలేజ్ యాజమాన్యం తీసుకున్న వినూత్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారత ఆర్మీలో పని చేస్తున్న వారి పిల్లలకు ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చారు. ఇంటర్మీడియట్ విద్యతోపాటు లక్షల్లో ఖర్చయ్యే ప్రతిష్టాత్మకమైన ఐ ఐ టి – జేఈఈ, నీట్ , సి పి టి కోర్సులను ఉచితంగా అందిస్తామని తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇతర వివరాలకు 9966334236, 9121334236 నంబర్లను సంప్రదించాలని కోరారు.



## పేదల కుటుంబాలకు అండగా ఉంటా..

**– పలు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి పల్లె**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో మాజీ మంత్రి పల్లె ఆదివారం పర్యటించి, పలు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని తంగేడు కుంట గ్రామంలో మాజీ మంత్రి పల్లె విస్తృతంగా పర్యటించారు. ఎస్సీ కాలనీ చెందిన రామప్ప అనారోగ్య కారణంగా నెల కిందట మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ చిన్నప్పుడు కాలు విరిగి ఆపరేషన్ జరగడంతో వారిని పరామర్శించారు. కొండకమర్ల రమణ కు హార్ట్ సర్జరీ జరగడంతో అతడిని, గుండె సమస్యతో బాధపడుతున్న రంగప్ప కుటుంబాలను పరామర్శించి ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దిగువ పల్లి లో ఇసుక దిబ్బలు పడి మృతి చెందిన జరిపిటి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి పరామర్శించారు. లక్ష్మీ నారాయణ మృతికి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర , మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, అంజినప్ప , బిజెపి మండల కన్వీనర్ వీర, సోము, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమర్ రహే అమర్ రహే మురళి నాయక్..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జమ్ము కాశ్మీర్లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన ఉమ్మడి జిల్లాల జవాన్ మురళి నాయక్ త్యాగం చరిత్రలో చిరస్మనీయంగా నిలుస్తోందని పలువురు ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ నాయకులు పేర్కొన్నారు. అనంతపురం ప్రధాన నగరంలో ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పిలుపుమేరకు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ సోదరులు మరియు ముస్లిం మహిళలు బూరుఖాలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ కి సంఘీ భావం తెలిపారు. అతి చిన్న వయసులోనే నాయక్ మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని తెలిపారు. మురళి నాయక్ ప్రాణ త్యాగాన్ని దేశం మరిచిపోదని అలాగే దేశ సరిహద్దుల్లో సైనికుల పోరాటాలు రప్రాణ త్యాగాలకు ఎవరు వెలకట్టలేరని మైనార్టీ క్రిస్టియన్ నాయకులు పేర్కొన్నారు. మధ్యతరగతి కుటుంబంలో ఒక గాను ఒకే ఒక్కకుమారుడు మృతి చెందడం తల్లిదండ్రులకు ఎంతో దుఃఖ సాగరంలో ముంచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరమరణం పొందిన మురళి నాయక్ కు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న వీర జవాన్ స్మారక స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతపురం టవర్ క్లాక్ నుండి బయలుదేరిన ర్యాలీలో వందలాదిమంది వీర జవాన్ మురళి నాయక్ అమర్ రహే, భారత్ మాతాకీ జై తదితర నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆల్ మేవా నాయకులు షేక్ షా వలి, దౌల, జిలాన్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సాలార్ భాష, సైఫుద్దీన్, ఖలందర్, ఎం జె భాషా స్వామి దాస్ మరియు ముస్లిం మహిళా నాయకురాలు రేష్మ, షానాజ్, కరిష్మా, ఫాతిమా, ముస్లిం మత పెద్దలు మౌలానాలో క్రిస్టియన్ ఫాదర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని 9వ వార్డు లో నివాసం ఉంటున్న రమేష్(35) అనే యువకుడు ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గత మూడు రోజుల క్రితం భార్యతో గొడవ పడి విడిగా ఉంటున్న వ్యక్తి ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. యువకుడు తనంటత తానే ఉరివేసుకున్నాడా లేదా ఎవరైనా చంపేసి ఉరి వేశారా అనే కోణంలో పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# అడిగేదెవరు..అంతా మా ఇష్టం..!

**– చెత్త బండ్లను గ్రామానికి దూరంగా డ్రైనేజిపైన వదిలేసిన పంచాయతీ కార్యదర్శి**

**– అధికారుల నిర్లక్ష్యంతో మూలనపడ్డ చెత్త బండ్లు**

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని శ్రీరంగరాజులపల్లి గ్రామంలో 1000 వరకు ఇల్లు ఉన్నాయి దాదాపు 3000వరకు ఓటర్లు ఉన్నారు .గ్రామంలో పలు వార్డుల్లో డ్రైనేజీలో మురుగునీరు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ఎస్సీ కాలనీలో 400 ఇల్లు ఉన్నాయి.దాదాపుగా ఈ డ్రైనేజ్ అనుకొని 80 ఇల్లు ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి సరిగా పర్యటించకపోవడం డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారం మురుగునీరు వల్ల ప్రజల ఆరోగ్యాలు చిన్నపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో అభివృద్ధి పక్కన పెడితే దాదాపుగా అక్కడ ఉన్న ప్రజలకు పంచాయతీ సెక్రెటరీ ఎవరు అనేదికూడా తెలియదు. బీసీ కాలనీలో కూడా ఇలాగే దర్శనమిస్తున్నాయి.నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు



నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మంది రోగాల భారిన పడే అవకాశం ఉంది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరి యా వంటి వ్యాధుల బారిన పడతా నేమోనని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది. ఈ



అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం కి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి చుట్టాపు చూపుగా వచ్చి పోవడంతో కాలనీలో పర్యటించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే , దీనికి తోడు చెత్త బండ్లు డ్రైనేజీ పైనే వదిలేశారు.

## అక్రమ కేసులు పెట్టి మా కుమారుడిని జైలు పాలు చేశారు

**– సమావేశంలో కన్నీరు పెట్టుకున్న బాధిత కుటుంబం..**

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం కోడి పల్లి గ్రామంలో కొంతమంది టిడిపి నాయకులు గ్రామంలో దౌర్జన్యాలు చేస్తూ అలజడులు సృష్టిస్తున్నారని ఆపై తమ కుటుంబం పై కక్షకట్టి తరచూ దాడులు చేయడం పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని దీంతో పోలీసులు చిత్రహింసలకు గురిచేసి నాన ఇబ్బందులు పెడుతున్నారని కోడిపల్లికి చెందిన భార్య భర్తలు రజియా భాను,బాబా ఫక్రుద్దీన్ కన్నీరు మున్నీరు తో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ప్రెస్క్లబ్లో రజియా భాను,బాబా ఫక్రుద్దీన్, కుమారుడు జబీ ఉల్లా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కొంతమంది టిడిపి నాయకుల దౌర్జన్యాలు,లేపాక్షి పోలీసులు చిత్ర హింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అండదండలతో ఎంపీటీసీ గంగాధర్, నాయకులు నాగరాజ్, ఆనంద్ రెడ్డి, గోపి తదితర నాయకుల ప్రోత్సాహంతో తమ కుటుంబంపై కక్ష కట్టి తరచు దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. గత నెల రోజుల క్రితం నాగేపల్లివద్ద ఉన్నఅనా ధికారిక బార్ అండ్ రెస్టారెంట్ వద్ద తమ గ్రామానికి చెందిన సుభాష్, శ్రీకాంత్ అనే వ్యక్తులు ఘర్షణకు తలబడ్డారన్నారు.అదే రోజు సాయంత్రం కోడి పల్లి గ్రామంలో సుభాష్, శ్రీకాంత్ అనే వ్యక్తులు ఘర్షణ చేసుకుంటున్నారు ఇది గమనించిన తన రెండవ కుమారుడు దాదా ఖలందర్ (24) ఇద్దరికీ నచ్చచెప్పి గొడవ నివారించారన్నారు. ఇది జరిగిన వాస్తవమని దీన్ని ఆసరా చేసుకున్న కొంతమంది టిడిపి నాయకులు కక్ష కట్టి సుభాష్ తో తన రెండవ కుమారుడు దాదా కలందర్ పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఏమాత్రం విచారించకుండా టిడిపి నాయకులు మాటలు విని ఏకపక్షంగా తన కుమారుడి పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగిందని



తెలిపారు. తన కుమారుడు బెంగళూరులో ఉన్నాడన్న విషయం తెలుసుకున్న పోలీసులు రెండు రోజుల క్రితం బెంగళూరుకు వెళ్లి నా కుమారుడిని అరెస్టు చేసి తీవ్రంగా కొట్టి చిత్ర హింసలకు గురి చేశారని విమర్శించారు. లేపాక్షి ఎస్సై తో పాటు కొంతమంది పోలీసులు నా కుమారుడిని ఎలా కొట్టారు గాయాల ఏ విధంగా అయ్యాయని ఫోటోలు చూపిస్తూ కన్నీరు మున్నీరుతో విలపించారు. ఇదే విధంగా 2024 లో జరిగిన పీర్ల పండుగ ఉత్సవాల రోజు కొంతమంది టిడిపి నాయకులు మా ఇంటిలోకి చొరబడి తన భార్య రజియా భానుపై తీవ్రంగా దాడి చేసి ఇబ్బందులకు గురి చేశారని బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఎప్పుడు పడితే అప్పుడు కొంతమంది టిడిపి నాయకులు తమ కుటుంబ సభ్యులపై దాడి చేయడం ఆ తర్వాత వాళ్లే పోలీసులకు ఫిర్యాదు చేయడం. వారి మాటలు వింటున్న పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. మాకు దయచేసి ఎస్పీ మేడం మా ఆవేదనను ఆలకించి విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

## సేవ్ ఆర్డిటి జేఏసీ ర్యాలిని జయప్రదం చేయండి..

మడకశిర మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలకు విదేశీ నిధులను నిలుపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల లక్షలాది మంది నిరుపేద కుటుంబాలు వీధిన పడ్డారని,ఈ దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తూ నేడు మడకశిర పట్టణంలోని డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ ని విజయవంతం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం మడకశిర తహసీల్దార్ కు వినతి పత్రం అందచేస్తామన్నారు. రాష్ట్రంలో కరువు సీమగా పేరొందిన రాయలసీమలో ని ప్రజలు ఇబ్బందులు పడుతున్న కనీస అవసరాలైన సరైన ఆహారం, ఇల్లు, తాగునీటిని కుల మతాలకు అతీతంగా ప్రజలకు అందించి న ఆర్డిటి సంస్థ అన్నారు. ఈ



కార్యక్రమానికి నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నాయకులు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు, యువత, ముఖ్యంగా ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ది పొందిన కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# మహిళా రైతు రంగమ్మకు చెందిన మామిడి తోట

# మహిళా రైతుకు విద్యుత్ అధికారుల షాక్!

- నకిలీ వినియోగదారుని పేరిట విద్యుత్ కనెక్షన్ - విద్యుత్ మోటారు చోరీ... పలుమార్లు ధ్వంసం
- ఆర్టీఐ కమిషనర్ నే తప్పుదోవ పట్టించిన విద్యుత్ అధికారులు - సిఎండి ఆదేశాలు బేఖాతర్
- న్యాయం చేయాలంటున్న మహిళా రైతు రంగమ్మ





**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వాస్తవాలతో కూడిన సమాచారాన్ని ఇవ్వలేక తప్పు మీద తప్పు చేశారు.. ఆ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి చివరికి ఓ నకిలీ వినియోగదారుడిని తెరమీదకు తీసుకొచ్చారు. అంతేకాదు... ఏకంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ నే తప్పుదోవ పట్టించి శ్రీ సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఓ మహిళా రైతుకు అన్యాయం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బాధిత మహిళా రైతు రంగమ్మ 'మేజర్ న్యూస్' కు వివరించారు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం మంగళ మడక గ్రామానికి చెందిన రైతులు రామాంజనేయులు, రంగమ్మ, రంగనాయకులు ఉమ్మడిగా వ్యవసాయ భూమిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కోసం 2014లో కదిరి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫీజును ముగ్గురు రైతులు కలిసి చెల్లించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మాత్రం రంగమ్మకు చెందిన మామిడి తోటలో అధికారులు ఏర్పాటు చేశారు. అయితే కొన్నాళ్ల తర్వాత.. రైతు రామాంజనేయులు తనకు విద్యుత్ కనెక్షన్ అవసరం లేదని.. తాను విద్యుత్ శాఖకు చెల్లించిన నగదు తిరిగి ఇవ్వాలని రంగమ్మపై ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే నిబంధనల ప్రకారం రామాంజనేయులు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదిస్తే అధికారులు ఆ రైతు ఇంటి విద్యుత్ బిల్లులకు ఆయన చెల్లించిన నగదులో కొంత మొత్తాన్ని సర్దుబాటు చేస్తారు. అయితే అధికారులను సంప్రదించకుండా రైతు రంగమ్మపై డబ్బులు మీరు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో సమస్య మొదలైంది. ఈ నేపథ్యంలో పలుమార్లు మహిళా రైతు రంగమ్మ ను బెదిరించడం, హెడ్జ్ ఫీజును తొలగించడంతో పంటకు పలుమార్లు నష్టం వాటిల్లింది. దీంతో బాధిత మహిళా రైతు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే ఇది ఇద్దరు రైతుల మధ్య పొలం వివాదం అని చెప్పి సమస్యను పరిష్కరించకుండా దాదాపు ఆరు నెలలు నిర్లక్ష్యం చేశారు. మధ్యలో ఈ ఆరు నెలలు నీరు అందకపోవడంతో పంట నష్టం తో పాటు, దాదాపు 30 మామిడి చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. చివరికి విద్యుత్ శాఖ అధికారులపై సమాచార హక్కు చట్టం ద్వారా బాధిత రైతు ఒత్తిడి తెచ్చారు. దీంతో వివరణ ఇవ్వడంలో భాగంగా.. విద్యుత్ లైన్మెన్ తప్పిదం వల్లే ఇది జరిగిందని, అతడిని వెంటనే అక్కడి నుంచి బదిలీ చేశామని, సంబంధిత రైతు రామాంజనేయులు పై పట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామంటూ ఏకంగా సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ నే విద్యుత్ శాఖ అధికారులు తప్పుదోవ పట్టించారు. అయితే వాస్తవానికి సంబంధిత లైన్మెన్ ను ట్రాన్స్ఫర్ చేయలేదు. రైతు రామాంజనేయులపై కూడా ఎలాంటి కేసు నమోదు చేయించలేదు. దీంతో విద్యుత్ శాఖ సీఎం డికి బాధితురాలు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సీఎం డి విచారణకు ఆదేశించారు. దీంతో ముదిగుబ్బ విద్యుత్ శాఖ ఏ ఈ, కదిరి విద్యుత్ శాఖ ఏడి బాధితుల పొలంలోకి వచ్చి విచారణ చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు రంగమ్మ సాగు చేసుకుంటున్న మామిడి తోటతో పాటు, బాధితురాలు రంగమ్మ పొలంలో రైతు రామాంజనేయులు అక్రమంగా కొంత బాగాన్ని కబ్జా చేసి సాగు చేసుకుంటున్న వేరుశనగ పొలాన్ని విడి విడిగా ఫోటోలు తీసి విచారణ చేసినట్లు సీఎంఓ అధికారులకు వివరణ ఇచ్చారు. ఈ ఫోటోలను ఆసరాగా చేసుకుని రైతు రామాంజనేయులు బాధితురాలి పొలంలో మరికొంత భాగాన్ని ఆక్రమించారు. దీంతో దిక్కు తెలియని స్థితిలో బాధితులు తిరిగి సీఎమ్ఓ అధికారులకు, సిఎండికి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.

దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బాధితురాలి కుమారుడికి ఫోన్ చేసి మీరు ఒకసారి ఆఫీసుకు రండి.. మీ సమస్యను పరిష్కరిస్తాం.. అని చెప్పారు. అలా ఫోన్లో చెప్పిన అరగంటకే ఏమైంది... వారి సమస్య పరిష్కారం చేసినట్లు దీంట్లో ఆన్లైన్ ద్వారా సీఎంవో అధికారులకు వివరణ పంపించారు. దీంతో షాక్ తిన్న బాధితులు మళ్లీ సీఎండీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో సిఎండి వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ని 2025 ఫిబ్రవరిలో ఆదేశించారు. అయితే మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని బాధితురాలు రంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు రంగనాయకుల పేరుతో ఉన్న విద్యుత్ సర్వీసును అక్రమంగా తొలగించి.. తప్పుడు డాక్యుమెంట్లతో గోపాల్ అనే వ్యక్తి పేరిట విద్యుత్ కనెక్షన్ ను మార్చినట్లు బాధితురాలు వాపోయింది. గత ఐదు సంవత్సరాలుగా గోపాల్ అనే వ్యక్తి పేరిటే విద్యుత్ కనెక్షన్ కొనసాగుతోందన్నారు. ఇదేం అన్యాయమని అడిగితే.. పోలీసులకు ఫిర్యాదు చేసుకోండని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళితే.. ఇది విద్యుత్ అధికారులే పరిష్కరించాలని, తమకు సంబంధం లేదని పోలీసులు చెబుతున్నారని తెలిపారు. ఇలా విద్యుత్తు, పోలీసు శాఖల అధికారులు ఒకరిపై ఒకరు చెబుతూ.. తమ సమస్యను పరిష్కరించడం లేదని బాధితులు వాపోయారు. తమ మామిడి తోటలో విద్యుత్ మోటారును కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఒకసారి చోరీ చేశారని, పలుమార్లు విద్యుత్ పరికరాలను ధ్వంసం చేసి విద్యుత్ సరఫరా ఆగిపోయేలా చేశారని, మామిడి తోటకు నిప్పంటించడంతో 20 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయని బాధితురాలు వాపోయారు. ఈ సంఘటనలపై ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఆత్మరక్షణ ఎంతో అవసరం

### - టీడీపీ మండల ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్




పామిడి, మేజర్ న్యూస్: బాల బాలికలకు ఆత్మ రక్షణ ఎంతో అవసరమని టీడీపీ మండల ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం అనంత డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటి సమాజంలో విద్యార్థినిలకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థినీలు ఆత్మస్థర్యం నింపే క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. మహిళలు, యువతులు, చిన్నారులపై జరు గుతున్న లైంగిక దాడుల నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ క్రీడలు వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్, ఫైట్ మాస్టర్ సాకే అశోక్ రాజు, ఇంటర్నేషనల్ కరాటే ప్లేయర్ శ్వేత, టీడీపీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మానసిక నిపుణులు లీలా మనోహర్, సీనియర్ కోచ్ విక్టర్, ఆకాడమి సెక్రెటరీ సాకే గోవిందు, షాప్ కోచ్ రాఘవేంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.



## శ్రీ నరసింహస్వామి జయంతి సందర్భంగా నీలకంఠాపురం దేవస్థానంలో విశేష పూజలు..

మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆలయ అర్చకులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. తొలుతగా స్వామి వారికి పంచామృత అభిషేకం అర్చకులు నిర్వహించి అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సి డబ్ల్యూయు సి సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారిని ఆలయ మాడవీధుల్లో ఉత్సవ విగ్రహం ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు మహా మంగళారతిని ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి దంపతులు, గ్రామస్తులు, భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**నేషనల్ హైవే అథారిటీ 1033 అంబులెన్స్ లో అనంతపురం ఆసుపత్రికి తరలింపు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని పంపనూరు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో కాలువ పల్లికి చెందిన సర్దానప్ప నాయక్ అనే యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. కాలువ పల్లి గ్రామానికి చెందిన సర్దానప్ప నాయక్ అనంతపురంలో పనులు ముగించుకుని తిరిగి కాలువపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన ఆతనిని నేషనల్ హైవే అథారిటీ వారి 1033 అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం ఆటో ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:పుట్టపర్తి పట్టణంలో ద్విచక్ర వాహనం ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన వెలుగు చూసింది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలం కరావుల పల్లి తండాకు చెందిన లక్ష్మీపతి నాయక్ ద్విచక్ర వాహనంలో పుట్టపర్తికి వస్తుండగా ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాల ముందు ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనం నెమ్మదిగా వెళుతుండగా వెనక నుండి ఆటో ఢీ కొట్టిందన్నారు. ద్విచక్ర వాహనం లో వెళుతున్న లక్ష్మీపతి నాయక్ చేతికి ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన పట్టణంలోని సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారన్నారు. దీంతో అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## కారు, ద్విచక్ర వాహనం ఢీ - ముగ్గురికి తీవ్ర గాయాలు

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపాన 44వ జాతీయ రహదారిపై ఆదివారం కారు, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ముగ్గురికి షేక్షావలి అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు... బెంగుళూరు నుంచి హైదరాబాదుకు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంను ఢీ కొట్టడంతో పామిడి బీసీ కాలనీకి చెందిన షేక్షావలి తీవ్ర గాయాల పాలయ్యారు. గమనించిన స్థానికులు క్షతగాత్రున్ని హుటాహుటిన పామిడి ప్రభు త్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు.



## ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ సభ్యులు ఎమ్మెస్ షబ్బీర్ తెలిపారు. హ్యూమన్ రైట్స్ ద్వారా పేదలకు వారి హక్కుల కోసం నిరంతరం తమ సంస్థ ద్వారా సేవలందిస్తామన్నారు. అనంతరం దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మృతికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు జయరాం నాయుడు, చాంద్ భాషా, కృష్ణ మూర్తి, ఈశ్వరప్ప, రామచంద్ర, మహబూబ్ బాషా తో పాటు మరికొంత మంది ఉన్నారు.

## ఘనంగా వినాయకుని విగ్రహ ప్రతిష్ఠ



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)లో ఆదివారం వినాయకుని విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ వినాయక విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక లకు టీడీపీ మండల ఇంఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ డెవలప్మెంట్ మెంబర్ చిలకల రాజగోపాల్, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ వీరుడు మురళి నాయక్‌కు ఘన నివాళులు



కూడేరు మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్ పహల్ గామా వద్ద ఇండియా పాకిస్తాన్ కాల్పుల లో మరణించిన మురళి నాయక్ కు కూడేరు మండలంలోని వివిధ రాజకీయ ప్రజా సంఘు ల నాయకులు ఆదివారం కూడేరు ఎస్టీ కాలనీ లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందరు కలిసి మురళి నాయక్ కు ఐదు నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘ నాయకులు లక్ష్మన్న లక్ష్మీనారాయణ శంకర్ నాయక్ సీనా నాయక్ సుబ్బు నాయక్ వైసిపి నాయకులు రామాంజనేయులు శ్రీకాంత్ వేణు ఓబులపతి ఆంజనేయులు ఈశ్వర్ నాయక్ రమేష్ నాయక్ సంగప్ప వెంకటేశులు రామాంజనేయులు పద్మబాయి సావిత్రమ్మ భాయి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పులకుర్తి వైసిపి సీనియర్ నాయకుడు చంద్ర సోదరుడు బి ఆర్ నాగరాజు నూతన గృహప్రవేశం పిలుపు మేరకు ఆదివారం వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి హాజరై, బి ఆర్ నాగరాజు దంపతులకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ నాగరాజు తో మాట్లాడుతూ నూతనంగా గృహ ప్రవేశం పట్ల హెచ్ కె హర్షం వ్యక్తం చేశాడు. ఆహ్వా నాన్ని మేరకు హెచ్‌కె కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో బసప్ప, మంజునాథ్ పాల్గొన్నారు..

# బిగ్ టీవీ హెల్త్ క్యాంపునకు విశేష స్పందన

## - ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ





మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం సి కోడిగి పల్లి గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. స్థానిక టిడిపి నాయకులు డాక్టర్ శ్రీనివాస్ కళ్ళుమర్రి ప్రభుత్వ వైద్య సిబ్బంది సహకారంతో ఈ క్యాంప్ కొనసాగింది. ముఖ్యఅతిథిగా టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ , కళ్ళుమర్రి సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ గంగమ్మ నాగరాజు, పాల్గొన్నారు. సుగర్ బిపి రక్త పరీక్షలను గ్రామస్తులు చేయించుకున్నారు. రోగులకు వైద్యులు చికిత్స అందించి మందులు మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం సేవా అందించిన వైద్య సిబ్బందికి టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ , సర్పంచ్ గంగమ్మ నాగరాజు, స్థానిక టిడిపి నాయకులు చేతుల మీదుగా శాలువాతో సన్మానించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కళ్ళు మర్రి సర్పంచ్ గంగమ్మ నాగరాజు, మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి రోగులకు ఉచితంగా చికిత్స మందులు మాత్రలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. వైద్యం అందించిన వైద్య సిబ్బందిన్నీ క్యాంప్ నిర్వహించిన బిగ్ టీవీ సిబ్బందినీ అభినందించారు. ఇలాంటివి ముందు ముందు సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మనూరు నాయకులు సి.కొడుదేపల్లి టిడిపి నాయకులు సి ఆర్ వెంకటరెడ్డి , శివారెడ్డి , మూర్తి, రామకృష్ణ, నాగప్ప, రామంజి, డీలర్ నరసింహప్ప పాల్గొన్నారు.